# ఆహారం

రొట్టెలు పాలస్తీనా ప్రజల ముఖ్య ఆహారం. సాధారణంగా స్త్రీలు ప్రతిదినం ఆహారాన్ని సిద్ధం చేస్తుండడం కద్దు (ఆది 18:6:2 సమూ 13:7-10). రొట్టెలు కొన్నిరోజులు పాటు పాడవ కుండా వుంటాయి కాబట్టి దూర ప్రయాణాలు చేసేవారు తమతో పాటు రొట్టెలు తీసుకెళ్ళే వారు(ఆది 45:23). తమ ప్రాంతం గుండా ప్రయాణించే పరదేశులను బాటసారులను ప్రజలు ఆహ్వానించి వారికి భోజనం పెడుతుండేవారు (ఆది 14:18). దేవుని ప్రజలు అవిధేయులైె నప్పుడు వారికి ఆహారం లభించదని దేవుడు హెచ్చరించాడు కూడ (లేవీయ 2 6:13-26).

సాధారణంగా రొట్టెలను పలుచగా వత్తి పెనంమీద కాల్చేవారు. దేవాలయంలో సన్నిధి రొట్టెల నిమిత్తం మందంగా వుండే పెద్ద రొట్టెలు చేసేవారు(నిర్గమ 25:23-30). యాజకులు మాత్రమే ఈ రొట్టెలను భుజించాలి. అయితే, దావీదు అతని అనుచరులు ఆకలితో వున్న ప్పుడు యాజకులు వారికి సన్నిధి రొట్టెలనిచ్చారు (1 సమూ 21:1-6).

ఐగుప్తు దేశం నుంచి వాగ్దానదేశానికి ప్రయాణమైన ఇశ్రాయేలీయులు అరణ్యంలో వున్న ప్పుడు సీవాయి వద్ద దేవుడు వారిని అద్భుతరీతిగా మన్నాడో పోషించాడు. మన్నా అంటే హెబ్రీ బాషలో ఇదేమి అని అర్థం. మన్నా పరలోకపు ఆహారం (నిర్గమ 16:4). ఇరవయ్యో శతాబ్ధంలో వెలికితీసిన మృతసముద్రపు గ్రంథపు చుట్టలు ఖుమ్రాన్ సమాజంలోని యూదులు రొట్టె ద్రాక్షారసాలను ఒకరితో ఒకరు పంచుకొని భోజనం చేసినట్లు తెలియజేస్తు న్నాయి. ఈ భోజనం అప్పటి కాలంలోని మంచి విషయాలకు రాబోయే కాలంలో దేవుడు శత్రువులను ఓడించడానికి మెస్సీయను పంపిస్తాడనే నమ్మకానికి సాదృశ్యమైన ఉత్సవ భోజనం.

యేసే క్రీస్తని, ఆయనే పరలోకపు జీవాహారమని (యోహాను 6:13-35) యేసు అనుచ రులు విశ్వసించారు. అనుదినాహారం కొరకు దేవుణ్ణి వేడుకోవాలని యేసు తన శిష్యులకు చెప్పాడు (లూకా. 9.3). యేసు పరలోకానికి ఆరోహణుడైన తర్వాత ఆయన శిష్యులు దేవుని ప్రజగా తాము పొందిన నూతన జీవాన్ని బట్టి రొట్టె విరిచి సహవాసం కలిగి జీవించారు (1 కొరింథీ 11:25,26: మార్కు 14:22-25).